విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 28, నవంబరు 2025

బహిరంగ చర్చకు సిద్ధమా

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: బిల్డర్ పబ్బతి వేణు సీపీఐ నాయకులపై చేసిన ఆరోపణలు నిరూపించాలని, పబ్బతి వేణు అక్రమాలను సాక్షాధారాలతో నిరూపిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.రంగనాయుడు అన్నారు. ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన తాళ్లపల్లి వీరయ్య కుటుంబసభ్యులకు చెందిన ఆస్తులను ఫోర్జరీ సంతకాలతో ఆక్రమించి చట్టాన్ని అతిక్రమిస్తూ అపార్ట్మెంట్‌లను నిర్మిస్తున్న పబ్బతి వేణు అక్రమాలను సాక్షాధారాలతో నిరూపిస్తామని, సీపీఐ నాయకులపై చేసిన ఆరోపణలకు బహిరంగ చర్చకు సిద్ధమా అని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.రంగనాయుడు పబ్బతి వేణుకు సవాల్ విసిరారు. సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబాఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య, భార్గవ్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్న, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, లక్ష్మీదేవి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి.హరినాథ్, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన వారు కమ్యూనిస్టులని, జిల్లా కేంద్రంలో బిల్డర్ పబ్బతి వేణు స్వాతంత్ర సమరయోధుడు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, మాజీ కౌన్సిలరయిన తాళ్లపల్లె వీరయ్య 2019 సంవత్సరంలో మరణించారని, ఆయనకు చెందిన ఆస్తిని కాజేయాలనే ఉద్దేశంతో ఫేక్ దస్తావేజులు సృష్టించాడన్నారు. కోర్టులో కేసు నడుస్తున్నా, స్టేటస్ కో ఉన్నా ఆస్తిని మున్సిపల్, కుడా అధికారులతో అప్రూవల్ చేయించుకొని రిజిస్టర్లు చేసుకోవడం జరిగిందన్నారు. తాళ్లపల్లి వీరయ్య వారసులు సీపీఐ కార్యాలయానికి వచ్చి తమ ఆస్తులు కబ్జాకు గురయ్యాయని తమతో విన్నవించుకున్నారని, ఈ విషయం మీద పబ్బతి వేణును ప్రశ్నిస్తే నిరంతరం ప్రజల కోసం పోరాటాలు చేసే కమ్యూనిస్టులను కల్తీ కమ్యూనిస్టులని మాట్లాడుతూ తన అవినీతిని ఎక్కడ బయట పెడతారో అని, ఆయనకు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆరోపించారు. పబ్బతి వేణు వల్ల రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఆత్మహత్య చేసుకోలేదా అని ప్రశ్నించారు. నంద్యాలలో మచ్చలేని వ్యక్తిగా ఉన్న న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఇలాంటి వ్యక్తులను పక్కన పెట్టుకుంటే అవినీతి మరకలు వారికి అంటుతాయని, ఇలాంటి వారిని పక్కన పెట్టాలన్నారు. పబ్బతి వేణు మీద భూకబ్జా ఆరోపణలు ఏవైనా ఉంటే సీపీఐ ఆఫీస్ దగ్గరికి వస్తే బాధితుల పక్షాన పోరాడుతామన్నారు. పబ్బతి వేణు చేసిన అసత్య ఆరోపణలకు సిపిఐ నాయకులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో తామే సీబీసీఐడీ, దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించాడు.

సురేంద్రబాబు నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర - నందికొట్కూరు: మరణానంతరం తన నేత్రాల దానం చేసి మరో ఇద్దరికి కంటి చూపున ప్రసాదించి పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలిచాడు ఓ యువకుడు వాటి వివరాలు పట్టణ పరిధిలోని ఏబీఎం పాలెంకు చెందిన మద్దిగట్ల సురేంద్ర బాబు అలియాస్ ప్రమోద్ 26న రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో కుటుంసభ్యులు చేర్పించారు. చికిత్సకు స్పందించక గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. దీంతో తమ కుమారుడి నేత్రాల ద్వారా మరో ఇద్దరికి కంటి చూపును ప్రసాదించాలనుకున్న తల్లి దండ్రులు లేట్ వీరస్వామి, లక్ష్మీదేవి, సురేంద్రబాబు నేత్రాలను దానం చేసేందుకు అంగీకారం తెలిపారు. మృతదేహం నుంచి నేత్రాలను హైదరాబాద్‌కు చెందిన ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వైద్యులు సేకరించారు. సురేంద్రబాబు నేత్రాలను అతని మేన మామ వైద్యులకు అందించారు. ఈ సందర్భంగా నందికొట్కూరు పట్టణంలోని పలు సేవా సంఘాలు, సేవా సమితి నాయకులు మద్దిగట్ల సురేంద్రబాబు అలియాస్ ప్రమోద్ కుటుంబ సభ్యులను అభినందించారు.

అబాకస్ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థిని

విశాలాంధ్ర - బనగానపల్లె: నంద్యాలలోని బాల అకాడమీ స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అబాకస్ పోటీలలో జోనల్ లెవెల్‌లో రెండో విజేతగా నిలిచిన బనగానపల్లె పట్టణానికి చెందిన డాల్ఫిన్ స్కూల్ విద్యార్థిని షీమను పాఠశాల కరస్పాండెంట్ సికిందర్, ఉపాధ్యాయులు అభినందించారు. బనగానపల్లె పట్టణానికి చెందిన విద్యార్థిని తల్లిదండ్రులలైన గాజుల మున్న షాకిర ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా జోనల్ లెవెల్‌లో రెండో విజేతగా నిలిచి బనగానపల్లె పేరును నిలబెట్టిన విద్యార్థిని షీమను బనగానపల్లె పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు.

డ్రంక్అండ్ డ్రైవ్‌లో వ్యక్తికి జైలు శిక్ష

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలో డ్రంక్అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వ్యక్తికి ఆళ్లగడ్డ జేఎఫ్ సీఎం కోర్టులో 14రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. ఇటీవల చాగలమర్రి పట్టణంలో నిర్వహించిన డ్రంక్అండ్ డ్రైవ్ కేసులో పాతబస్టాండుకు చెందిన అలంసాగిరి ఉసేనాబాషా పట్టుబడ్డాడన్నారు. ఆళ్ళగడ్డ కోర్టులో గురువారం హాజరుపరుచగా జేఎఫ్సీఎం కోర్టు జడ్జి టి.భాస్కర్ 14 రోజుల జైలు శిక్ష విధించారని తెలియజేశారు.

బొలెరో దగ్ధం కేసులో ఒకరి అరెస్ట్

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలోని ఎర్రగుడి గ్రామంలో బొలెరో వాహనాన్ని దగ్ధం చేసిన కేసులో ఒకరిని అరెస్ట్ చేసినట్లు సిఐ రమేష్ బాబు గురువారం తెలిపారు. గ్రామంలోని పోలు సురేష్‌కు చెందిన బొలెరో వాహనాన్ని ఈనెల 11వ తేదీన అర్ధరాత్రి పెట్రోల్ పోసి కాల్చిన కేసులో మొదటి నిందితుడి అదే గ్రామానికి చెందిన శశి తేజను అరెస్ట్ చేసినట్టు తెలిపారు. కొలిమిగుండ్ల ఆర్టీసీ బస్టాండ్ నందు శశి తేజను గురువారం అరెస్టు చేసి బనగానపల్లె కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. రెండో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

విద్యుత్ డీఈఈగా శ్రీనివాసులు బాధ్యతలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా శ్రీనివాసులు గురు వారం బాధ్యతలు చేప ట్టారు. నంద్యాల రూరల్ సెక్షన్‌లో ఏఈగా పని చేస్తున్న ఆయనను పదోన్నతి పై ఆళ్లగడ్డకు బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన డిఈఈ కు వాటర్ యూజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నూక నరసింహారెడ్డి, సబ్ డివిజన్ పరిధిలోని ఏఈలు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. చాగలమర్రికి చెందిన శ్రీనివాసులు ఆళ్లగడ్డ ఆపరేషన్ డీఈఈగా బాధ్యతలు స్వీకరించడం పట్ల అధికారులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీనివాసులు మాట్లాడుతూ వినియోగదా రులకు సత్వర సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని రైతులకు విద్యుత్ వినియోగదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

రెగ్యులర్ కార్యదర్శిని కేటాయించండి

విశాలాంధ్ర - శిరివెళ్ల: మండల పరిధిలోని జీనపల్లి గ్రామంలో ఉన్న గ్రామ వార్డు సచివాలయానికి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో గ్రామస్థాయిలో అభివృద్ధి సంక్షేమం కుంటుపడుతున్నదని గ్రామస్తులు తెలియజేశారు. గ్రామం లోని పరిసరాల పరిశుభ్రతకు స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి ఇతర అభివృద్ధి పనులకు రెగ్యులర్ కార్యదర్శి లేకపోవడం పట్ల గ్రామంలో కొన్ని పనులు ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రభుత్వం నిర్దే శించిన సర్వేలు, సకాలంలో పూర్తి కావడం లేదని గ్రామస్తులు తెలిపారు. గ్రామ స్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయపరిచి, సమగ్ర సమాచారం సేకరించి, ప్రజాప్రతినిధులకు అందజేయడానికి, ప్రజలకూ, ప్రభుత్వానికీ వారధిగా ఒక ప్రభుత్వ ఉద్యోగి ఉండాల్సిన అవసరాన్నీ గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయితీకి ఒక గ్రామ పంచాయితీ కార్యదర్శి పదవిని కేటాయించింది. ఇది 2002 నుంచి అమలులోకి వచ్చింది. ఇంతవరకు కొన్ని గ్రామ పంచా యతీలకు రెగ్యులర్ కార్యదర్శిలు లేకపోవడం ఇన్చార్జిల వల్లనే విధులు నిర్వహించాల్సి రావడం జరుగుతున్నదని తద్వారా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలులో జాప్యం జరుగుతున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు.

రుచి సరే.. కడుపునిండా పెట్టడం లేదు

- మీ పిల్లలకైతే ఇలాగే పెడతారా
- కడుపునిండా అన్నం పెట్టాలి
- నిర్వాహకులపై ఎమ్మెల్యే ఆగ్రహం

విశాలాంధ్ర- కొత్తపల్లి: కస్తూరిబా గాంధీ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం సరే కానీ, కడుపునిండా పెట్టడం లేదని, పిల్లలకు రుచికరమైన భోజనాన్ని కడుపునిండా పెట్టాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆగ్రహం వ్యక్తపరిచారు. గురువారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా ఆఫీసులో ఉన్న పలు రిజిస్టర్లు తనిఖీ చేసి, వంట గదిలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన భోజనాన్ని పరిశీలించి స్టోర్ రూమ్‌లో స్టాక్, సరుకులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రభుత్వ హాస్టల్లో ఉన్న విద్యార్థులకు రుచికరమైన భోజనంతోపాటు కడుపునిండా పెట్టేందుకు అన్ని రకాల ఏర్పాట్లు తీసుకోవడం జరిగింది అన్నారు. క్షేత్రస్థాయిలో నిర్వాహకులు ఇష్ట రాజ్యాంగ విద్యార్థులకు భోజనం అందించడం పై మండిపడ్డారు. కనీసం పిల్లలకు తినేందుకు కడుపునిండా భోజనం పెట్టకపోవడంపై ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. హాస్టల్లో ఏ ఒక్క రికార్డు సరిగ్గా లేదని కనీసం రికార్డులు చూపించమంటే ఒకరి మొఖాలు ఒకరు చూసుకోవడం ఏంటని టీచర్లపై మండి పడ్డారు. రుచి సరే కానీ ఇంతమంది ఉపాధ్యాయులు ఉన్న కనీసం పిల్లలకు ఉదయం అందించే టిఫన్ కూడా సరిగ్గా పెట్టడం లేదన్నారు. చికెన్ అరకొరగా వేస్తూ చేతులు దులుపుకోవడం బాధాకరమన్నారు. హాస్టల్లో ఇప్పటి వరకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటోలు ఏర్పాటు చేయకపోవడంపై నిర్వాహకులపై మండపడ్డారు. కనీసం స్టోర్ రూమ్‌లో ఉన్న స్టాక్ లేవని రాత్రికి ఎలా భోజనం వడ్డిస్తారని పిల్లలకు చాలీచాలని భోజనం పెట్టడం పునరావృతం అయితే ఇక్కడ పని చేసే అందరిపై శాఖా పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తనిఖీల్లో టిడిపి మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్ నాగంపల్లి సొసైటీ చైర్మన్ నాగేశ్వర రావు యాదవ్ ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

కుక్కల దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: పట్టణంలోని ఎల్ఎం కాంపౌండ్ కాలనీలో వాకింగ్ చేస్తున్న వ్యక్తిపై కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన ఘటన గురువారం చోటు చేసుకుంది. కోగిల మునిస్వామి ఉదయాన్నే వాకింగ్ చేస్తుండగా వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. దీంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతన్ని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇటీవల కోవెలకుంట్ల పట్టణంలో కుక్కల బెడద అధికంగా ఉందని అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టణంలో కుక్కలు అనేక మందిపై దాడి చేసిన ఘటనలు జరిగాయి. గత మూడు రోజుల క్రితం భాస్కర్ రెడ్డి గోడౌన్ వద్ద బైక్ పై వెళుతున్న అంజి అనే వ్యక్తి కుక్కలు అడ్డు రావటంతో కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని 108లో ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. తరచూ పట్టణంలో ఎక్కడో ఒకచోట కుక్కలు చిన్నారులు, పెద్దలు మహిళలపై దాడి చేస్తూనే ఉన్నాయి. అయినప్పటికీ అధికారులలో చలనం లేదు. మేజర్ గ్రామ పంచాయతీ ఐన కోవెలకుంట్లకు రెగ్యులర్ ఈవో లేకపోవడంతో డిప్యూటీ ఎంపీడీవో ఉన్న ప్రకాష్ నాయుడు కోవెలకుంట్ల గ్రామపంచాయతీకి ఇంచార్జీ ఈఓగా వ్యవహరిస్తున్నారు. దీంతో గ్రామపంచాయతీ పాలన గాడి తప్పిందని ప్రజల నుండి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి పిర్యాదులు వెళ్ళాయి. డిప్యూటీ ఎంపీడీవో విధులు నిర్వహిస్తున్న ప్రకాష్ నాయుడుకు మేజర్ గ్రామపంచాయతీ అయినా కోయిలకుంట్ల గ్రామ పంచాయతీకి ఈఓగా అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఈవో తన విధులను సక్రమంగా నిర్వహించలేక పోతున్నారు.

భాస్కరాపురం గ్రామానికి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: మండలంలో ఏడాది కాలం నుండి విద్యుత్ శాఖకు రెగ్యులర్ ఏఈ లేకపోవడం వల్ల ప్రజలు అంధకారంలో ఉన్నారని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎక్కడ ఏ సమస్య వచ్చినా పరిష్కరించే పరిస్థితి లేదని తక్షణమే ప్రభుత్వం స్పందించి రెగ్యులర్ ఏఈని నియమించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు అన్నారు. భాస్కరపురం గ్రామంలో కరెంటు ఎప్పుడు వస్తుందో పోతుందో తెలియని పరిస్థితి ఉందని, తక్షణమే ప్రత్యేక విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గురువారం జూపాడు బంగ్లా సీపీఐ కార్యాలయంలో మండల నాయకులు మక్బుల్ బాష, రాజు, రమణలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. వారు మాట్లాడుతూ మండలంలో సంవత్సర కాలం పాటు రెగ్యులర్ విద్యుత్ ఏఈ లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఇంచార్జీ విద్యుత్ అధికారి ఎప్పుడు ఉంటారో ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి ఉందన్నారు. అందుకే పని విభజన చేయడంలో కూడా అధికారి లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఉన్నాయన్నారు. అనేక గ్రామాల్లో 24 గంటల విద్యుత్ సదుపాయం లేక ప్రజలు ఇబ్బం దులకు పడుతున్నారని భాస్కరపురం గ్రామానికి 24 గంటల విద్యుత్ లైన్ ఇవ్వాలని, అనేక సార్లు ఆందోళన చేసినప్పటికీ ప్రభుత్వం ఇంకా స్పందించ లేదని తక్షణమే అన్ని గ్రామాలకు దూరంగా ఉన్న భాస్కరపురంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా అధికారులు తక్షణమే సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో విద్యుత్ కార్యాలయం ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు.

ఇంటి బేస్ మట్టాలను తొలగించారు.. న్యాయం చేయండి

విశాలాంధ్ర - కొలిమి గుండ్ల : మండలం లోని ఇటి క్యాల గ్రామ పరిధిలో కొలిమి గుండ్ల చెందిన ఎస్సీల ఇంటి బేస్ మట్టా లను గుర్తు తెలియని వారు తొలగించారని న్యాయం చేయాలంటూ తహసీల్దార్‌కు గురువారం వినతిపత్రం ఇచ్చారు. అంజనమ్మ, కంబగిరి రాజు, కంబయ్య, జయరాజు, చిన్న కులాయి తహ సీల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. బాధితులు మాట్లాడుతూ ఇటిక్యాల గ్రామ పరిధిలోని సర్వే నెంబర్‌లు 112/ఏ, 763/1లలో కొలిమిగుండ్లకు చెందిన 70 మంది మాల కుటుంబాలకు చెందిన తాము గతంలో పట్టాల పొజిషన్ చూపించడంతో బేస్ మట్టాలు నిర్మించుకున్నామన్నారు. గత ఏడాదిలోనే ఈ సమస్యపై తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లగా అర్హత మేరకు ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని చెప్పి ఎండార్స్‌మెంట్ ఇచ్చా రన్నారు. ఈనెల 26న రాత్రి ఎవరులేని సమయంలో ఇంటి బేసి మట్టాలను తొల గించారన్నారు. విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు.

ల్యాండ్ సర్వే పనులను పరిశీలించిన తహసీల్దార్

విశాలాంధ్ర - శిరివెళ్ల: మండల పరిధిలోని పూలతోట కొట్టాల గ్రామ సమీపంలో గురువారం జరుగుతున్న ల్యాండ్ సర్వే పనులను తహసీల్దార్ విజయశ్రీ పరిశీలించారు. 203/బి సర్వేనెంబర్ రస్తా వివాదంపై నంద్యాల జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేయగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం వివాదాస్పద రస్తాను సర్వే కొలతలు వేశారు. మండల సర్వేయర్ చిన్న మల్లయ్య గ్రామ సర్వేయర్లు, విఆర్ఓలు, వీఆర్ఏలు, అర్జీదారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పూలతోట కొట్టాలలో జరుగుతున్న సర్వే పనులు ఆలస్యం కావడం వల్ల మరో గ్రామంలో జరుగుతున్న సర్వే పనులకు హాజరు కాలేకపోయినట్లు సమాచారం.

శబరిమలైకి బయలు దేరిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని ఏక శిల పదనెట్టాంబడి అయ్యప్ప స్వామీ ఆలయం నుండి ఆళ్ళగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల భిజేంద్రారెడ్డి గురువారం శబరి మలైకు బయలు దేరారు. 41 రోజుల దీక్షల అనంతరం స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురుస్వామీ రాయుడు ఇరుముడి కట్టారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ముడుపులు చెల్లించేందుకు పలువురు భక్తులు స్వాములకు కానుకలు ఇచ్చారు. గంగుల సారికా రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, వైసీపీ నాయకులు గణేష్‌రెడ్డి, వెంకట రమణ, ఉపసర్పంచ్ సోహెల్, షబ్బీర్, శేషురమేష్, ఖాధర్‌బాష, రలిసాగారి షరీఫ్ పాల్గొన్నారు.

శ్రీ సంకల్ప్ ఒలింపిడ్ స్కూల్ వారి విద్యాయాత్ర

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్, బాలాజీ కాంప్లెక్స్ విద్యార్థులకు సమాచారంతో కూడిన విద్యా యాత్రను నిర్వహించారు. మహానంది సమీపంలో ఉన్న వై.ఎస్.ఆర్ హార్టికల్చర్ విశ్వవిద్యాలయ అధికారులు పిల్లలను ఎంతో ప్రేమతో స్వాగతించారు. అనంతరం వారు ఆకర్షణీయమైన పీపీటీల ద్వారా మనకు మేలు చేసే కీటకాలు, హానికర కీటకాలు, అవి మనకు, మొక్కలకు కలిగించే ప్రభావాల గురించి విద్యార్థులకు వివరించారు. వివిధ రకాల మట్టులు, వాటి లక్షణాలు, ఏ మొక్క ఏ రకం నేలలో బాగా పెరుగుతుందో విద్యార్థులకు వివరించారు. విద్యార్థులను వ్యవసాయ భూములకు తీసుకెళ్లి, అక్కడ ఉల్లిపాయ, సీతాఫలం, జామ వంటి పంటలు ఎలా పెరుగుతాయి, వాటి అంకురోత్పత్తి ప్రక్రియ ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా చూపించారు.

ఎన్సీసీ యూనిట్‌కు ప్రజ్ఞ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : స్థానిక ప్రజ్ఞ డిగ్రీ కళాశాలలో కళాశాల చైర్ పర్సన్ హేమలత రెడ్డి అధ్యక్షతన, ప్రిన్సిపల్ శివ రామిరెడ్డిల ఆధ్వర్యంలో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులను ఎన్సీసీ యూనిట్‌కు ఎంపిక చేశారు. ఎన్సీసీ అధికారులు సుబేదార్ అలోక్ కుమార్, తహసీల్దార్ పింజు శ్రఫాలు విద్యార్థులకు శారీరక, దృఢత్వ గ్రౌండ్ పరీక్షలు నిర్వహించారు. 109 మంది విద్యార్థులకు 31 మంది ఎన్సీసీ యూనిట్‌కు ఎంపిక చేశారు. కళాశాల సిటిఓ నాగేంద్ర, రఫీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

మినుము వంట దున్నేసిన రైతు

విశాలాంధ్ర - చాగలమర్రి: మండలంలోని మద్దూరు గ్రామానికి చెందిన నాగేశ్వరరావు అనే రైతు తను సాగు చేసిన 4 ఎకరాల్లోని మినుము పంటను గురువారం ట్రాక్టరుతో దున్నేశారు. ఈ ఏడాది కురిసిన అధిక వర్షాలకు, పంటకు తెగుళ్ల రావడంతో దిగుబడి రాకపోవడంతో పంటను దున్నేశాడు. రూ.1.6లక్షల మేరా పెట్టుబడి పెట్టి పండించిన మినుము కోత దశ చేరుకున్నా దిగుబడే రాకపోవడంతో దిక్కుతోచక పంటను దున్నేశానని రైతులు వాపోయారు. అధిక వర్షాలతో ఇలా పంటలు నాశనమైన రైతులను ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని రైతు కోరారు.

మోటార్ సైకిల్ చోరీ

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్ర సమీపంలో డాక్టర్ కిరణ్ కుమార్ గెస్ట్ హౌస్ ఎదురుగా ప్రధాని రహదారి పక్కన పార్కింగ్ చేసిన మోటార్ సైకిల్ చోరీకి గురైంది. వివరాల మేరకు కొలిమిగుండ్ల చెందిన కుల్లె సాయి నరసింహుడు తన మోటార్ సైకిల్‌ను ఈనెల 26వ తేదీన ప్రధాన రహదారి పక్కన పార్కింగ్ చేసి నాపరాల లారీ లోడింగ్‌కు గనులలోకి వెళ్లాడు.లోడింగ్ వెళ్లి తిరిగి వచ్చి చూసేటప్పటికి మోటార్ సైకిల్ కనిపించలేదన్నారు. తన మోటార్ సైకిల్‌ను గుర్తు తెలియని వ్యక్తి చోరీ చేసి తీసుకు వెళ్తున్నట్లు సీసీ కెమెరాలో రికార్డు అయిందని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

బైపాస్ నిర్మాణంపై మంత్రి సమీక్ష

విశాలాంధ్ర - బనగానపల్లె: రాష్ట్ర సచివాలయంలోని ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కార్యాలయంలో బనగానపల్లె బైపాస్ నిర్మాణంపై ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులతో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. బైపాస్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం రెండు విడతలుగా దాదాపుగా రూ.5 కోట్లు చెల్లించామని బైపాస్ నిర్మాణం త్వరితగతన చేపట్టి, నిర్దేశిత వ్యవధిలో పూర్తి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ శాఖ ఈఎన్సీ వివేకానంద రెడ్డి, కర్నూలు ఎస్ ఈ మహేశ్వరరెడ్డి, నంద్యాల ఈఈ శ్రీధర్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి స్కై పాటీల్లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాలలో జరిగిన ఏపీ స్టేట్ లెవెల్ స్కై స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో చాపిరేవుల మార్నింగ్ స్టార్ విద్యార్థులు గుంపు ఖవాంకి, లోబ, అయెరో స్కై ఆంశాలలో పాల్గోని బంగారు, వెండి, కాంస్య పథకాలు సాధించారని మార్నింగ్ స్టార్ ప్రిన్సిపాల్ ఝాన్సీ జోసెఫ్, కరస్పాండెంట్ సిస్టర్ నీతు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పథకాలు సాధించిన స్కై విద్యార్థులను, అందుకు కృషి చేసిన మాస్టర్ నూర్ బాషను అభినందించారు.

సమగ్ర ఓటర్ల జాబితా రూపకల్పనకు చర్యలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: జిల్లాలో స్పష్టమైన, సక్రమమైన ఓటర్ల జాబితా రూపొందించడానికి సమగ్ర చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్‌కు వివరించారు. విజయవాడలోని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎలక్టోరల్ రోల్స్, ఓటర్ మ్యాపింగ్, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 సంబంధిత సన్నాహక పనులపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష జరిగింది. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్‌తో పాటు డీఆర్ఓ రాముడాయక్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల జాబితాకు సంబంధించిన ఏ దరఖాస్తులూ పెండింగ్‌లో లేవని, బూత్ స్థాయి అధికారుల రేషనలైజేషన్ ప్రతిపాదనలను ఇప్పటికే పంపించినట్లు, వాటికి సంబంధించిన బిఎల్ఓ వివరాలన్నీ సమర్పించినట్లు అన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎలాంటి బిఎల్ఓ ఖాళీలూ లేవని, ఎన్నికల ఖర్చుల నివేదికను కూడా సీఈఓ కార్యాలయానికి పంపినట్లు తెలిపారు. జిల్లాలోని మూడు నియోజక వర్గాల్లో ఎన్నికల పనితీరు మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వెల్లడించారు.

ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శివ బాలిరెడ్డికి జాతీయ స్థాయి పురస్కారం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాల ఫిజియో థెరపిస్టుల సంఘం కార్యదర్శి డాక్టర్ శివ బాలిరెడ్డి వారణాసిలోని బెనారస్ హిందూ యూనివర్సిటీ మెడికల్ సైన్సెస్ ఇన్స్టిట్యూట్ లో ఇటీవల జరిగిన రెండు రోజుల అంతర్జాతీయ స్థాయి సదస్సులో సమర్పించిన పరిశోధన పత్రానికి ఉత్తమ వైజ్ఞానిక పరి శోధనపత్ర పురస్కారం అందుకున్నారు. ఉత్తరప్రదేశ్ మధురలో ఉన్న సంస్కృతి విశ్వవిద్యాలయం రిహాబిలిటేషన్ సైన్సెస్ శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న నంద్యాలకు చెందిన ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శివ బాలిరెడ్డి అంతర్జాతీయ సదస్సులో ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్సల తర్వాత రోగి పునరావాసంలో ఫిజియోథెరపీ పాత్ర అన్న అంశంపై సమర్పించిన పరిశోధన పత్రానికి ఉత్తమ వైజ్ఞానిక పరిశోధన పత్రం అవార్డును నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ సంతోష్ పాండే, సైంటి ఫిక్ కమిటీ చైర్మన్ డాక్టర్ కృష్ణ శర్మ, నిర్వాహక కార్యదర్శి జ్ఞాన్ పురీ అందజేశారు.

బనగానపల్లె రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై హర్షం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: బనగానపల్లెను నూతన రెవెన్యూ డివిజన్‌గా ప్రభుత్వం ఏర్పాటు చేయడం పట్ల స్థానిక టిడిపి నాయకులు వర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో అభినంద సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బన గానపల్లెను నూతన రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన రోజు నుండి బీసీ అంటే అభివృద్ధి అంటే బిసి అనే ఒకే ఒక నినాదంతో అధికారం చేపట్టిన మొదటి పర్యాయం నుండి నియోజకవర్గ ప్రజలకు ఎన్నడూ లేని విధంగా అభివృద్ధిని చేసి చూపి ప్రజల మనసులను ఆకట్టుకున్న ఏకైక నాయకుడు శ్రీ బీసీ జనార్ధన రెడ్డి. అటువంటి నాయకులు ఇప్పుడు ఆంధ్ర రాష్ట్రానికి మంత్రిగా కావటం, బనగానపల్లె నియోజకవర్గం రెవెన్యూ డివిజన్‌గా మార్చుకోవటం తో భవిష్యత్ తరాలకు ఎంతగానో లబ్ధిని చేకూర్చే నిర్ణయంతో శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోతాదని, రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం వలన పరిపాలనా పరమైన సౌలభ్యాన్ని ప్రజలు అందిపుచ్చుకోవటంతో పాటుగా అనేకమైన ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు నియోజకవర్గంలో ఏర్పాటు చేయుటకు అవకాశం కలుగుతుందని తద్వారా నియోజకవర్గ ప్రజలకు ఉపాధి, విద్య, వైద్యం వంటి అనేకమైన మౌలిక సదుపాయాలు కల్పన జరుగుతుందని ఇకపై నుండి బనగానపల్లె నియోజకవర్గం యొక్క రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయని తెలియపరుస్తూ సమీప భవిష్యత్తులో కోవెలకుంట్లను కూడా తిరిగి నియోకవర్గంగా తీర్చిదిద్దాలని తద్వారా కోవెల కుంట్ల నియోజకవర్గ ప్రజల చిర కాల కోరికను తీర్చి తిరుగులేని విజయాన్ని సాధిస్తూ భవిష్యత్తు లోనూ మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 28, నవంబరు 2025

జిల్లా అధ్యక్షుడు కావలెను

గత 9 నెలలుగా ఖాళీగా ఉన్న డీసీసీ అధ్యక్ష పదవీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : డీసీసీ అధ్యక్షుడు కావాలను కున్నావా దరఖాస్తు చేసుకోండి అని కాంగ్రెస్‌పార్టీ అదిష్టానం కోరుతుంది. గత 9 నెలలుగా డీసీసీ అధ్యక్షుడు పదవీ ఖాళీగా ఉంది. ఖాళీగా ఉన్న అధ్యక్షత పదవికి దరఖాస్తులు చేసుకోవాలని ఇటీవల పార్టీ అదిష్టానం పిలుపు నివ్వడం జరిగింది. కర్నూలు జిల్లా ఒకప్పటి కాంగ్రెస్‌పార్టీ అడ్డా కాంగ్రెస్ పార్టీకి ఉద్దండులను అందించిన జిల్లా కోట్ల విజయబాస్కర్‌రెడ్డి, దామోదరం సంజీవయ్య, పెండేకంటి వెంకటసుబ్బయ్య, మాచాని సోమప్ప, రాచోటి రామయ్య, కోసిగి దొరలు, లక్ష్మీకాంతరెడ్డి లాంటి ఉద్దండులను కాంగ్రెస్‌పార్టీకి అందించిన జిల్లా. టీడీపీ అధికారంలోకి రాకముందు వచ్చిన తరువాత తనదైన ముద్ర వేసుకుంది. దేశానికి తొలి తెలుగు ప్రదానిని అందించిన జిల్లా కూడా ఉమ్మడి కర్నూలు జిల్లానే . దామోదరం సంజీవయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏఐసీసీ అధ్యక్షులుగా పనిచేయగా, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. పెండేకంటి వెంకటసుబ్బయ్య కేంద్ర మంత్రిగా, గవర్నర్‌గా పని చేశారు. కర్నూలు డీసీసీ అధ్యక్షులుగా గతంలో మహామహులు పనిచేసినా ఇటీవల డీసీసీ అధ్యక్షులుగా రఘురామిరెడ్డి, బీవై రామయ్య, సుధాకర్‌బాబు, మధన్‌గోపాల్, లక్కసాగరం లక్ష్మీరెడ్డి, సర్దార్‌బుచ్చిబాబు, అహ్మద్ అలీఖాన్, బాబూరావు, మురళీకృష్ణ తదితరులు పనిచేశారు. డీసీసీ అధ్యక్షునిగా పనిచేస్తూ పలు ఆరోపణలు రావడంతో అదిష్టానం మురళీకృష్ణను తొమ్మిది నెలల క్రితం సస్పెండ్ చేసింది. అప్పటి నుండి డీసీసీ పీఠం ఖాళీగా ఉంది. పీసీసీ అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిలా వచ్చిన తరువాత అయినా జిల్లా కాంగ్రెస్‌పార్టీ పుంజుకుంటుందని చూసినా ఏమాత్రం మార్పు రాలేదు. కోట్ల కుటుంబం కర్నూలు జిల్లాలో కాంగ్రెస్‌పార్టీని ఒంటి చేత్తో నడిపిన చరిత్ర ఉంది. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి మృతి చెందిన తరువాత ఆయన తనయుడు కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి కర్నూలు ఎంపీగా పనిచేయడమే కాకుండా కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రిగా పని చేశారు. కాంగ్రెస్‌పార్టీలో కోట్ల కుటుంబం ఏమి చేబితే అదే వేదంగా ఉండేది. 2019 ఎన్నికలలో కోట్ల కుటుంబం కాంగ్రెస్ వీడి టీడీపీలో చేరడంతో కాంగ్రెస్‌పార్టీకి పెద్దదిక్కులేకుండా పోయింది. జిల్లాలో ఎంతో ఘన చరిత్ర కలిగిన కాంగ్రెస్‌పార్టీకి నేడు అధ్యక్షుడు లేకపోవడం విశేషం. ఇటీవలన జిల్లాకు వచ్చిన ఏఐసీసీ ఇన్‌చార్జి యోగేష్ డీసీసీ అధ్యక్షస్థానంకు దరఖాస్తులు చేసుకోవాలని కోరడం పార్టీ పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. అధ్యక్షస్థానం పార్టీలో చాలా మంది ఆశావహులు ఉన్నా పార్టీని ముందుండి నడిపించే వారి కోసం పార్టీ పరిశీలిస్తుందని ఆపార్టీ వర్గాలు అంటున్నారు. 2014 ఎన్నికలలో ఘోర పరాజయం తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ తన ఉనికిని కోల్పోయింది. రాష్ట్ర విభజన చేసిందనే ఆగ్రహంతో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌పార్టీపై ఆగ్రహంతో తిరస్కరించారు. ఆతరువాత 2019, 2024 ఎన్నికలలో కూడా కాంగ్రెస్‌పార్టీ ఆశించిన స్థాయిలో అటు రాష్ట్రంలో, ఇటు జిల్లాలో ఓట్ల శాతంకూడా పొందకపోవడం విశేషం. డీసీసీ అధ్యక్షుని నియామకం కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఏఐసీసీ పరిశీలకులు కోరడం జరిగిందని ఆపార్టీ శ్రేణులు చెపుతున్నాయి. మరి నూతన అధ్యక్షుని ఎన్నిక ఈ సారైనా జరుగుతుందా లేదా వేచిచూద్దాం.

ఎలక్టర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి తీసుక రావాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: ఎలక్టర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి తీసుకొని రావాలని ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గురువారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ జిల్లాలలో పెండింగ్‌లో ఉన్న ఫామ్స్‌ను త్వరగా క్లియర్ చేయాలన్నారు. అదే విధంగా ఎలక్టర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి తీసుకొని రావాలన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మీద ఈఆర్ఓలకు, ఏఈఆర్ఓలకు, బీఎల్ఓలకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమాల గురించి, ఎలక్టర్ల మ్యాపింగ్ ప్రక్రియ, బీఎల్ఓ, ఎపిక్ కార్డుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు సంబంధించి ఈఆర్ఓలకు, ఏఈఆర్ఓలకు, బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఎలక్టర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. బీఎల్ఓలకు ఈరోజు జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. బీఎల్ఓ ఐడి కార్డులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫార్మ్‌లను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామ న్నారు. ఎపిక్ కార్డులను కూడా పంపిణీ చేశామని కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

సరైన విచారణ లేకుండానే సిబ్బందిని తొలగించడం విచారకరం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండలంలోని నాగలాపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టకుండా, సరైన ఆధారాలు లేకుండానే ఐసీడీఎస్, సీడీపీవో, అంగన్వాడీ వర్కర్ పుష్ప, హెల్పర్ అయ్యమ్మలను నిర్ధాక్షణంగా తొందరపాటు నిర్ణయంతో విధుల నుంచి పూర్తిగా తొలగించడాన్ని ఏఐటీయూసీ అనుబంధ సంఘం అర్బన్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ పూర్తి స్థాయిలో వ్యతిరేకిస్తున్నట్లు ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు టి.వీరేష్ అన్నారు. గురువారం ఏఐవైఎఫ్ కార్యాలయంలో ఆదోని అర్బన్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్, ఏఐటీయూసీ ముఖ్య నాయకులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశ ఉద్దేశించి అంగన్వాడీ గౌరవాధ్యక్షుడు టి.వీరేష్, అంగన్వాడి రాష్ట్ర సమితి సభ్యురాలు గౌసియా, జిల్లా కార్యవర్గ సభ్యురాలు జానకి, అర్బన్ అధ్యక్ష కార్యదర్శులు ఈరమ్మ, శారద, గీత, ప్రభావతి, శంకరమ్మ మాట్లాడుతూ ఈనెల10న నాగలాపురం గ్రామంలో అంగన్వాడీ రెండు సెంటర్లో ప్రభుత్వ ద్వారా సరఫరా చేసిన పాలను పిల్లలు తాగిన తర్వాత కొంతమంది పిల్లలు అస్వస్థకు గురైన సంఘటన చోటు చేసుకున్న విషయం గుర్తు చేశారు. అంగన్వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎలాంటి నిర్లక్ష్యానికి గురి కావడం లేదని, స్వయాన గ్రామస్తులు చెప్పినప్పటికీ అధికారులు ఎందుకు ఏకపక్ష నిర్ణయంతో చర్యలు ఎందుకు తీసుకున్నారాని ప్రశ్నించారు. అన్యాయంగా, అకారణంగా అంగన్వాడి సిబ్బందిని తొలగిస్తున్నట్లు తీసుకుని నిర్ణయాన్ని రద్దుచేసి తక్షణమే విధుల్లో చేరే విధంగా జిల్లా కలెక్టర్ సిరి ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి సిబ్బంది పట్ల నిర్లక్ష్యం వహిస్తే భారీ స్థాయిలో ఉద్యమాలకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం వస్తుందని హెచ్చరించారు.

మా గ్రామాలను పెద్ద హరివాణంలో కలప వద్దు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: పెద్ద హరివాణం మండలంలో మా గ్రామాలను కలపవద్దని ధనాపురం, చాగి, బసాపురం, మదిరే, కడితోట, ఇస్వీ ఆయా గ్రామాల ప్రజలు రామస్వామి, చాగి రాముడు తదితరులు కలిసి సంబంధిత అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఆదోని చుట్టుపక్కల 10 కిలోమీటర్లు ఉన్న గ్రామాలను ఆదోనిలోనే కలపాలని విజ్ఞప్తి చేశారు. పెద్ద హరివనం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో హరించదగ్గ విషయం అన్నారు. పెద్ద హరివాణం చుట్టుపక్కల ఉన్న గ్రామాలను కలుపుకొని, అవసరమైతే హొలగుంద మండలానికి చెందిన ఇటువైపు ఉన్న కొన్ని గ్రామాలను కలుపుకుని పెద్ద హరివనంను మండల కేంద్రంగా ప్రకటన చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు. పెద్ద హరివాణం మండల కేంద్రంలో ఆదోని వైపు ఉన్న చాగి, నారాయణ పురం వంటి గ్రామాలను కలిపితే సుధీర్ఘంగా 50 కిలోమీటర్ల దూరం ఏర్పడుతుందని, ప్రయాణానికి చాలా ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్రజలు పడే ఇబ్బందులను ముందుగానే పసిగట్టి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని ఆయా గ్రామాల ప్రజల అభిప్రాయ సేకరణ చేపట్టి పెద్ద హరివానాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరారు. ప్రజల యొక్క వివరణ లేకుండా పెద్ద హరివాన మండల కేంద్రంలో కలిపితే ప్రజలు రోడ్డెక్కే పరిస్థితి ఏర్పడుతుందని విజ్ఞప్తి చేశారు.

రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - చిప్పగిరి: రైతుల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని బెల్డోన సహకార పరపతి సంఘం అధ్యక్షులు కొండా రామాంజనేయులు అన్నారు. గురువారం స్థానిక బెల్డోన సహకార పరపతి సంఘం బ్యాంకు నందు సొసైటీ చైర్మన్‌గా కొండా రామాంజనేయులు బ్యాంకు సీఈఓ హరికృష్ణ ఆధ్వర్యంలో బాధ్యతలు చేపట్టారు. ఈయనతో పాటు సొసైటీ డైరెక్టర్లుగా బంటన హాల్ దస్తగిరి, నంచర్ల కృష్ణవేణి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైన కొండా రామాంజనేయులు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి సహకారంతో బ్యాంకు అభివృద్ధికి తోడ్పడు తానని, మండల రైతులకు అందుబాటులో ఉంటూ రైతుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో చిప్పగిరి గ్రామ సర్పంచ్ గోవిందరాజులు, మాజీ మండల కన్వీనర్ వెంకటేష్ చౌదరి, సర్పంచ్ పురుషోత్తం, రాముడు తో పాటు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఏఐసీసీ అబ్జర్వర్ యోగేష్, పీసీసీ అబ్జర్వర్ సాకే శంకర్‌లు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు తీరని నష్టం జరుగుతుందన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విస్తృతంగా కృషిచేసి పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావాలన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి క్రాంతి నాయుడు మాట్లాడుతూ జిల్లాలో వలసల నివారణ చర్యలు చేపట్టి, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు, విద్యా, వైద్య రంగాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. డీసీసీ అధ్యక్ష పదవికి తమకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గాల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న వేతనాలను ఇవ్వాలి

విశాలాంధ్ర-పత్తికొండ: ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న స్కావెంజర్స్‌కు పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ అనుబంధ స్కావెంజర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సుంకమ్మ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో పని చేస్తున్న స్కావెంజర్స్‌కు గుర్తింపు కార్డులు ఇచ్చి, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. గత పది సంవత్సరాలుగా పనిచేస్తున్న స్కావెంజర్స్ పై కూటమి నాయకులు రాజకీయ వేధింపులకు గురి చేయడాన్ని మానుకోవాలన్నారు. స్కావెంజర్స్‌కు పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 200 మంది పిల్లలకు ఒక ఆయాను కేటాయించాలన్నారు. ఆయాలకు 55 సంవత్సరాలు నుండి 62 సంవత్సరాల వరకు సర్వీస్ కల్పించాలన్నారు. ఈ సమావేశంలో స్కావెంజర్స్ యూనియన్ నియోజక వర్గ అధ్యక్షులు లక్ష్మీదేవమ్మ, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంటయ్య, రంగన్న, స్కావెంజర్స్ జ్యోతి, మహదేవమ్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం



విశాలాంధ్ర -గోనెగండ్ల: అన్నదాతలకు అన్ని విధాలా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని సాగునీటి సంఘాల తుంగభద్ర డ్యాం వైస్ చైర్మన్ టమాటా వుశేన్, మాజీ ఉప సర్పంచ్ రమేష్ నాయుడు, ఉప సర్పంచ్ రాంపురం కాశీంవలి, బూత్ కన్వీనర్ కొండల షఫీలు అన్నారు. గురువారం గోనెగండ్ల లో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ కూటమి చెపడుతున్న సంక్షేమ పథకాలు గురించి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ, రెండో విడత డబ్బులు జమ చేశారని వివరిచారు. ఈ కార్యక్రమంలో గోళ్ల లక్ష్మి నారాయణ, కోత్తంటి పక్కృరద్దీన్, కడపల చిన్న వెంకటేశ్వర్లు, బండమీద గోకారి, అక్బర్,గౌండ రహుమ్ తుల్లా,గోల్ల నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో చైర్మన్‌గా బెవిని ఈరన్న బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - ఆలూరు: ఆలూరు మండలం సింగిల్ విండో చైర్మన్‌గా బెవిని ఈరన్న, డైరెక్టర్లు సునంద, షేక్షావలి బుధవారం అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇందుకు సంబంధించిన కార్యక్రమం ఘనంగా నిర్వహించగా, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు, నాయకులు భారీ సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. సింగిల్ విండో పదవీ బాధ్యతలను స్వీకరించిన అనంతరం చైర్మన్ బెవిని ఈరన్న మాట్లాడుతూ రైతుల అభ్యున్నతే తమ ప్రధాన లక్ష్యమన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, రుణాలు, ఇతర వ్యవసాయ అవసరాల విషయంలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే స్పందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శీనప్ప, మూన్న, అంజి, మోక మల్లయ్య, పటేల్ యాదవ్, బేలగంటి హనుమప్ప, న్యాయవాది ప్రవీణ్ కుమార్ సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

కె.నాగలాపురంలో రైతన్న మీకోసం

విశాలాంధ్ర-గూడూరు: మండలంలోని కె.నాగలాపురం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు నిర్వహించారు. గురువారం టీడీపీ మండల కన్వీనర్ జె.సురేష్, సర్పంచ్ నయోమి, వ్యవసాయ అధికారులతో కలిసి ఇంటింటా తిరిగి కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా జె.సురేష్ మాట్లాడుతూ ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను అమలు చేసి రైతులను ఆదుకుంటున్నామన్నారు. రానున్న రోజుల్లో రైతులకు మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకొచ్చి రైతాంగాన్ని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కేడీసీసీ చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆధ్వర్యంలో కోడుమూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

29న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - ఓర్వకల్లు : స్థానిక మండల ప్రజా పరిష్యత్ కార్యాలయ భవనంలో 29న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నాగ అనసూయ ఒక ప్రకటనలో అన్నారు. సమావేశంలో విద్య, వైద్యం, ఉపాధి, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వ్యవసాయం, గృహాలు, రోడ్లు వంటి అంశాలపై చర్చించనున్నట్లు చెప్పారు. సమావేశానికి ఆయా శాఖల మండల అధికారులు, సర్పంచులు, కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపిడిఒ కోరారు.

ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: పెరుగుతున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు తప్పకుండా ఆంగ్ల భాష పై పట్టు సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని క్లస్టర్ యూనివర్సిటీ కె.వి.ఆర్ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ రంగారెడ్డి అన్నారు. క్లస్టర్ యూనివర్సిటీ కేవీఆర్ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల శాఖ విభాగాధిపతి డాక్టర్ ఎస్ఎం భాష అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. క్లస్టర్ యూనివర్సిటీ కేవీఆర్ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ రంగారెడ్డి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఆంగ్లం తెలిసిన వారు ఉన్నారని, విద్యార్థులు ఈ భాషని ఎక్కువ నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల శాఖ అధ్యాపకులు సునీత, లలిత, సోనీ, జ్యోతి, ఈశ్వర్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బాలుడు మృతి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పెద్దకడబూరు గ్రామానికి చెందిన వడ్డే ప్రవీణ్ కుమార్ (6) అనే బాలుడు ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు ఎస్సై నిరంజన్ రెడ్డి గురువారం విలేకరులకు తెలిపారు. ఈ నెల 11న మృతుడు చిన్నారి వడ్డే ప్రవీణ్ కుమార్ స్కూలుకు వెళ్లాలని స్నానానికి వేడి నీరు తీసుకునే సమయంలో అనుకోకుండా పిల్లవాడికి మంటలు అంటుకున్నాయని వెల్లడించారు. తీవ్రంగా గాయపడిన బాలుడిని ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించామన్నారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నూలు హెూమియో హాస్పిటల్ నందు చికిత్స చేయించినారన్నారు. అయినా కాలిన గాయాల నుండి కోలుకోలేక గురువారం తెల్లవారుజామున మృతి చెందారన్నారు. మృతుని తండ్రి వడ్డే నగేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నిరంజన్ రెడ్డి తెలిపారు.

తేనెటీగల దాడి.. ముగ్గురి పరిస్థితి విషమం

విశాలాంధ్ర-గూడూరు : మండలంలోని కె.నాగలాపురంలో తేనెటీగల దాడి చేయడంతో ముగ్గురు పరిస్థితి విషమంగా మారింది. గురువారం సాయంత్రం గ్రామానికి చెందిన చిరంజీవి, భాగ్యమ్మ, నాగేంద్రులు ఇంటి ముందు ఉండగా, పెద్ద తేనేటీగలు దాడి చేశాయి. దీంతో వారు తీవ్రంగా గాయపడ్డారు. దాదాపు గంటపాటు తేనె తీగలు దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు. అపస్మారక స్థితిలో ఉన్న ముగ్గురిని 108 సహాయంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో...

రేషన్ బియ్యం అక్రమ తరలింపు

చూసి, చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు

విశాలాంధ్ర - వెల్దుర్తి: మండల కేంద్రంలోని వెల్దుర్తి, క్రిష్ణగిరి, మండలాలకు చెందిన సివిల్ సప్లయ్ నుండి ప్రభుత్వం నిర్ణయించిన లారీలో బియ్యం తరలించకుండా ఇష్టరాజ్యంగా ట్రాక్టర్లతో తరలిస్తు న్నారని సిపిఐ మండల కార్యదర్శి టి.కృష్ణ, పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు డి.రాజు ఆరోపించారు. గురువారం స్థానిక సివిల్ సప్లై అధికారులతో మాట్లాడారు. ప్రైవేట్ వాహనాల ద్వారా రేషన్ బియ్యాన్ని తరలిస్తే బ్లాక్ మార్కెట్కు తరలించే ప్రమాదం ఉందన్నారు. వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాలకు చెందిన గతంలో డీలర్లు బ్లాక్ మార్కెట్‌కు డైరెక్ట్‌గా తరలించిన దాఖలాలు ఉన్నాయన్నారు. సివిల్ సప్లయ్ అధికారులు ప్రభుత్వం నిర్ణయించిన వాహనాల ద్వారానే తరలించాలన్నారు. ప్రైవేట్ వాహనాల ద్వారా తరలిస్తే సంబంధిత జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

రైతుల అభ్యున్నతికి పదవిని అంకితం చేస్తా

విశాలాంధ్ర -ఆలూరు: మండలం సింగిల్ విండో డైరెక్టర్‌గా నియ మితులైన ఎస్.సునంద గురువారం ఘనంగా పదవీ బాధ్యతలు స్వీక రించారు. ఉదయం వాల్మీకి విగ్రహానికి పూల మాల వేసినివాళి అర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ర్యాలీగా వెళ్లి కార్యక్రమ స్థలానికి చేరుకున్నారు. గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన స్థానిక ప్రజలు, రైతులు, నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలి కారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎస్.సునంద మాట్లాడుతూ రైతుల అభ్యున్నతే మా ప్రధాన ధ్యేయం. ఈ పదవిని రైతుల సేవకే అంకితం చేస్తాను అని స్పష్టం చేశారు. సింగిల్ విండో ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలు, రుణాలు, సబ్సిడీల పంపిణీ వంటి కీలక వ్యవసాయ అనుబంధ సేవలు మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జనసేన నాయకులు మూన్న, అంజి, శేఖర్, రంగస్వామి, రాజు, ప్రసాద్, యశోద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని సునందను అభినందించారు.

ఆదోని జిల్లాగా ప్రకటించండి

విశాలాంధ్ర - కౌతాళం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు ఆదోని సెకండ్ బాంబే అని ప్రసిద్ధి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం జిల్లాల పునరుద్ధరణలో ఆదోని జిల్లాగా ప్రకటించకపోవడం దురదృష్టకరమని, మంత్రాలయం నియోజకవర్గం సీపీఐ నాయకులు భాస్కర్ యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్ నందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నాయకులు వెంకటేష్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇచ్చేంత వరకు ఆందోళన ఆగదు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్: మృతి చెందిన 13 మంది పారిశుద్ధ్య కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని వారి కుటుంబ సభ్యులతో ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 11వ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ శివకృష్ణ అధ్యక్షత వహించగా ఈరోజు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బారాయుడు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ఎమ్మిగనూరు మున్సిపల్ పరిధిలో కరోనా సమయం నుండి మున్సిపల్ పారిశుద్ధ్య విభాగంలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన 13 మంది కార్మికుల కార్మికుల పిల్లలకు ఔట్సోర్సింగ్ జీవో నెంబర్ 25 ప్రకారం రూ.2 లక్షలు వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఐదేళ్లుగా న్యాయమైన కార్మికుల సమస్యను నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని, కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చేంతవరకు ఆందోళన కొనసాగించాలని వారు కార్మికులను దేశించి మాట్లాడారు. ఐదు సంవత్సరాల నుండి కార్మికులకు ఎక్స్గ్రేసి ఇవ్వకుండా ఉద్యోగాలు ఇవ్వకుండా మున్సిపల్ కమిషనర్ ఎందుకు నిర్లక్ష్యం వహించారు అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిల్ మృతి చెందిన వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని తీర్మానం చేసిన ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి, రెకమెండ్ చేయగా, కలెక్టర్ సంతకం పెట్టినా ఎందుకు ఉద్యోగాలు కార్మికుల పిల్లలకి ఇవ్వకుండానే వారు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి తిమ్మ గురుడు, పట్టణ కార్యదర్శి విజయేంద్ర, సిపిఐ ఎమ్మిగనూరు పట్టణ కార్యదర్శి జి.రంగన్న,వ ండల కార్యదర్శి రాజీవ్, ఐఎఫ్‌టీయూ నాయకులు కుమారు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎల్లప్ప, ప్రతాప్, శివ, యోహాన్, ఈరన్న, రాముడు, హరీఫ్, రంగన్న, శాంతప్ప, నాగరాజు, మల్లన్న, నాయకత్వం వహించారు.

రైతులను రాజుగా చూడడమే కూటమి ధ్యేయం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : రైతులను రాజుగా చూడడమే కూటమి ప్రభుత్వం ధ్యేయయని టీడీపీ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి మునెప్ప అన్నారు. గురువారం మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటికి వెళ్లి 17 నెలలుగా కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పథకాల గురించి వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతుల కోసం అనేక పథకాలు కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం పార్టీలు కులాలు చూసి పథకాల అమలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు సైతం ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకొని స్వల్ప కాల వ్యవధిలోనే చేతికొచ్చే పంటలను వేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో వ్యవసాయ శాఖకు, వెలకోట్లు నిధులు కేటాయించిందని, రైతులుకు రెండు పంటలకు సాగునీరుతోపాటు వాగులు వంకులు నదులు జలకళ లాడుతున్నాయని సాగుకు, తాగునీటికి డోకా లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

బీపీఎస్, ఎల్ఆర్ఎస్ అమలు వేగవంతం చేయాలి



విశాలాంధ్ర - కర్నూలు సీటీ : బిల్డింగ్ పీనలైజేషన్ పథకం (బీపీఎస్), లేఅవుట్ రెగ్యులరైజేషన్ పథకం అమలు కర్నూలు నగరంలో వేగవంతంగా జరగాలని, ఈ రెండు పథకాల ప్రయోజనాలను ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్, ప్రాంతీయ పట్టణ ప్రణాళిక ఉప సంచాలకులు సంజీవ్ కుమార్ సూచించారు. గురువారం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని క్రెడాయ్ కార్యాలయ సమావేశ భవనంలో కమిషనర్, ప్రాంతీయ పట్టణ ప్రణాళిక ఉప సంచాలకులతో కలిసి బిల్డర్లు, పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలు, అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని ప్రజలు పూర్తిగా వినియోగించుకునేందుకు అధికార సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమ నిర్మాణాలను గుర్తించాలని సూచించారు. సంబంధితులకి నోటీసులు జారీ చేసి బీపీఎస్, ఎల్ఆర్ఎస్ పథకాల ద్వారా తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేయాలని తెలిపారు. వచ్చే జనవరి 23 వరకు ఎల్ఆర్‌యస్, మార్చి 11 వరకు బీపీఎస్ గడువు కొనసాగుతుందని, అప్పటి వరకు ప్రక్రియను పూర్తి చేయాల్సిందిగా సూచించారు. అనుమతుల్లేకుండా నిర్మించిన భవనాలకు నిర్మాణ విస్తీర్ణం, స్థల యోజన, భద్రత హామీ పత్రం, రహదారి విస్తరణ సమ్మతి పత్రం, అర్హత కలిగిన నిర్మాణ ఇంజినీర్ అందించే స్థిరత్వ ధృవీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాలన్నారు. ప్రభుత్వ భూములు, వివాదాస్పద యాజమాన్యభూములు, చెరువులు, వాగులు, కాలువలు ఆక్రమించి నిర్మించిన కట్టడాలు, తీరప్రాంత నియంత్రణ మండలి నియమాలకు విరుద్ధంగా ఉండే నిర్మాణాలకు బీపీఎస్ వర్తించదని స్పష్టం చేశారు. అనధికార లేఅవుట్ల విషయంలో తక్షణమే నోటీసులు జారీ చేసి, క్రమబద్ధీకరణకు ప్రజలను ప్రోత్సహించాలన్నారు. పథకాల ద్వారా క్రమబద్ధీకరణ చేయనివారిపై చట్టపరమైన చర్యల్లో ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. ఎల్ఆర్ఎస్ పథకానికి ఇప్పటివరకు రెండు విడతల్లో మొత్తం 1,988 దరఖాస్తులు అందాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా సూచించారు. సమావేశంలో ఇన్‌ఛార్జి సిటీ ప్లానర్ వెంకటరమణ, జిల్లా పట్టణ నిర్మాణ అధికారి శశిలత, కుడా సహాయ ప్రణాళికాధికారి హయాత్ మొద్దిన్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, క్రెడాయ్ నిర్వాహక సభ్యులు, సాంకేతిక నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 28, నవంబరు 2025

ఓటర్ల మ్యాపింగ్‌లో పొరపాట్లకు తావివ్వరాదు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: జిల్లాలో నిర్వహిస్తున్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పొరపాట్లకు తావివ్వరాదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి శిక్షణా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయం లోని సునయన ఆడిటోరియంలో కర్నూలు, పాణ్యం, ఆదోని నియోజకవర్గాల బూత్ లెవెల్ ఆఫీసర్ (బిఎల్ఓ)లతో ఎస్ఐఆర్ - 2026 శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో కర్నూలు, పాణ్యం, ఆదోని నియోజక వర్గాలకు సంబంధించిన ఓటర్ల మ్యాపింగ్ వెనుకబడి ఉందన్నారు. ఈ ప్రక్రియలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా స్వామ్య దేశంలో ఎన్నికల నిర్వహణ చాలా కీలకమన్నారు. ఎన్నికల నిర్వహణ బాగా జరగాలంటే పటిష్టమైన ఓటర్ జాబితా ఉండాలన్నారు. అందులో భాగంగానే ఈ ప్రక్రియ నిర్వహణ జరుగుతోందని తెలిపారు. 2002 ఓటర్ల జాబితా, 2025 ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్లను సరిచూసి ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరుగుతోందని, ముందుగా టేబుల్ టాప్ ఎక్సర్సైజ్‌ను పూర్తి చేసి అనంతరం. బిఎల్వోలు ఇంటింటికీ వెళ్ళి ఓటర్ల గురించి విచారించి, నిర్ణీత ఫారంలలో ఓటర్ వివరాలు సేకరించు కోవాలని, ఆ తర్వాతనే డ్రాఫ్ట్ రోల్‌లో పేర్లు ఉంచాలని తెలిపారు. మరణించిన ఓటర్ వివరాలు, అందుబాటులో లేని ఓటర్ల వివరాలు నిర్ణీత ఫారాలలో సేకరించుకొని, నోటీసులు అందజేసి తొలగించడానికి చర్యలు తీసుకో వాలని తెలిపారు. రాబోయే పది రోజుల్లో అర్బన్ 80 శాతం, రూరల్ 90 శాతం ఓటర్ల మ్యాపింగ్ జరగాలని, ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్వో వెంకట నారాయణమ్మ, సంబంధిత నియోజకవర్గాల తహసీల్దార్‌లు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దారులు పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా శ్రీ బాల సాయిబాబా ఆరాధనోత్సవాలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రతి ఏడాది నవంబరు 27న భగవాన్ శ్రీ బాలసాయి బాబా వారి వర్ధంతి సంధర్భంగా నిర్వహించే భగవాన్ శ్రీ బాలసాయి సేవా సమితి గురువారం కర్నూలు నిలయం యందున్న బాబా వారి ఆశ్రమంలో ఆరాధనోత్సవములు, దీన జన సేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్ర భాతం సేవతోపాటు, భజనలు అభిషేకాలు, రథోత్సవం, హోమాలు నిర్వహించారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరం,అన్న వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీ బాల సాయిబాబా ట్రస్ట్ చైర్మన్ రామారావు మాట్లాడుతూ భగవాన్ శ్రీ బాల సాయిబాబా ఆరాధన ఉత్సవాలు శ్రీ నిలయంలో అత్యంత వైభవంగా జరిగాయని తెలిపారు. ఆరాధన ఉత్సవాల్లో భాగంగా 12 హోమ గుండాలు ఏర్పాటు చేయగా, 300 మంది భక్తులు హోమంలో పాల్గొన్నారని తెలిపారు. విశ్వశాంతి కోసం అందరికీ సేవ చేయాలన్న శ్రీ బాల సాయిబాబా ఆశయ సాధనకు అనుగుణంగా హోమాలు, సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని వెల్లడించారు. శ్రీ బాల సాయిబాబా భక్తుల నుంచి ఏదైతే ఆశించారో, వారి ఆశయానికి అనుగుణంగా వీలున్నంతవరకు ప్రజలకు సేవ చేయాలన్నారు. భక్తులందరికీ శ్రీబాలసాయిబాబా ఆశీస్సులు ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యురాలు ఇందిరా మాట్లాడుతూ శ్రీ భగవాన్ బాల సాయి బాబా ఆరోధోత్సవాల్లో భాగంగా దుర్గాదేవిని 9 రూపాయల్లో పూజించే ఒక శక్తివంతమై హిందూ ఆచారమే నవ చండి హోమమని తెలిపారు. దుర్గాదేవి, చిన్న మస్తా దేవిని స్మరిస్తూ మంత్రాలు ఉచ్చరించడం జరిగిందన్నారు.ప్రతి ఏడాది ఆరాధన ఉత్సవాల్లో భాగంగా నెల ముందు నుండి హోమంలో పాల్గొనే వారి పేర్లు నమోదు చేస్తామని, ఈ ఆరాధన ఉత్సవాల్లో 150 మంది జంటలతో హోమం దిగ్విజయంగా పూర్తి చేసినట్లు వెల్లడించారు. కుటుంబంలో ఉద్యోగం వచ్చిందనో మంచి జరిగిందనో స్వచ్ఛందంగా హోమం కార్యక్రమంలో భక్తులు పాల్గొంటున్నారని, వచ్చే ఏడాది ఎక్కువమంది హోమంలో పాల్గొని, భగవాన్ శ్రీ బాల సాయిబాబా ఆశీస్సులు పొందాలని ఆమె భక్తులకు సూచించారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి, మెరుగైన భవిష్యత్తుకై ల్యాప్‌టాప్ అందజేత

విశాలాంధ్ర -ఆలూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సరస్వతి దేవి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గురువారం విశిష్టంగా జరిగింది. పూర్వ విద్యార్థిని కె.తులసి, తన తల్లిదండ్రులు కరిగొంద గోవిందప్ప, జయమ్మ దంపతుల జ్ఞాపకార్థం పాఠశాలలో ఆలయం నిర్మించి, నూతన విగ్రహ ప్రతిష్టను నిర్వహించారు. అనంతరం పంచామృతాభిషేకం, యజ్ఞహోమాలు, ప్రత్యేక అలంకరణలతో పూజలు నిర్వహించారు. తులసి సోదరి ధనలక్ష్మి గత పదేళ్లుగా స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పలకలు వంటి విద్యా సామగ్రిని అందిస్తూ వస్తుండగా, ఈ ప్రతిష్ట సందర్భంగా పక్కనున్న ఎంపీపీ స్కూల్ ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు పలకలు అందజేశారు. సేవా కార్యక్రమంలో భాగంగా హులేబీడు గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థిని నిఖితకు జయశ్రీ టెక్నాలజీస్, హైదరాబాద్ వారి సౌజన్యంతో డెల్ ల్యాప్‌టాప్ అందించారు. కుటుంబ సభ్యులు, గురు వులు, విద్యార్థులు, బంధుమిత్రులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

ముస్లింలు రాజకీయంగా చైతన్యం కావాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ముస్లింలు రాజకీయంగా చైతన్యం కావాలని ముస్లిం ఐక్యవేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎస్ఎం సుబాన్ పేర్కొన్నారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని షాదీ ఖానా లో ఆళ్లగడ్డ జేఏసీ కన్వీనర్ బీరువాల భాష ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రముఖ ముస్లిం పెద్దలు, ముస్లిం సంఘాల నాయకులు, ముస్లిం మేధావులతో ముస్లిం మైనార్టీలు రాజకీ యంగా ఎలా ఎదగాలన్న అంశంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ డిసెంబర్ ఒకటో తేదీన అయ్యలూరు మెట్ట వద్ద నుండి నంద్యాల గాంధీ సర్కిల్ అక్కడి నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ముస్లిం రాజకీయ చైతన్య యాత్ర నిర్వహించడం జరుగుతుందని సుభాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ జేఏసీ కన్వీనర్ బీరువాల బాష, ఎస్‌డిపిఐ నాయకులు ఖాజావలి, ఫక్రుద్దీన్, టిడ్కో గృహ సమస్యల సాధన సమితి నాయకుడు బాజాన్, బైక్ మెకానిక్ నూర్ బాష, ఆటో ఖలీల్ హుస్సేన్, మజీద్, హుస్సేన్ బాష, జమాల్ వలి తదితరులు పాల్గొన్నారు.

అస్మిత ఖేలో ఇండియా షూటింగ్ బాల్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : పట్టణంలోని డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ క్రీడా మైదానంలో గురువారం ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అస్మిత ఖేలో ఇండియా షూటింగ్ బాల్ లీగ్ ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ లీగ్ ద్వారా మహిళల్లో క్రీడలపట్ల ఆసక్తి మరింతగా పెరుగుతుంది. గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఉన్న ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించే వేదికగా ఇది మారుతుందన్నారు. మహిళలు క్రీడా రంగంలో రాణించేందుకు ఇటువంటి పోటీలు ఎంతో దోహద పడతాయన్నారు. కర్నూలు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి భూపతి రావు, స్కూల్ గేమ్స్ సెక్రటరీ రాఘవేంద్ర, అసోసియేషన్ సభ్యులు పరమేశ్వర రెడ్డి, మధుసూదన్, కిరణ్ కుమార్, సుభాన్ బాష, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు పద్మలత, మాధవి, నాగేశ్వరి, గీత, సుమలత పాల్గొ న్నారు.

సొదరదిన్నేలో పోలీసుల పల్లెనిద్ర

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: మండల పరిధిలోని సొదరదిన్నే గ్రామంలో బుధవారం రాత్రి మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం జరిగింది. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కొరకు ప్రజల సమస్యలను నేరుగా చేసుకునేందుకు గ్రామాలలో పోలీస్ అధికారులు పర్యటించి పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలతో ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ సూచనలతో పల్లెనిద్ర కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు గ్రామ ప్రజలతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల గురించి వాటి బారిన పడకుండా ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలో అవగాహన కల్పించడంతోపాటు గ్రామంలో ప్రజలు అందరూ సోదర భావంతో ఐకమత్యంగా ఎంతో ప్రశాంతంగా జీవించాలని ఏదైనా గ్రామంలో సమస్య ఉంటే వారి దృష్టికి తీసుకుని రావాలని ప్రజలకు సూచించారు. మహిళలు చిన్నారుల కొరకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని మహిళ భద్రత కొరకు ప్రత్యేకంగా శక్తి యాప్ రూపొందించి అమలు చేయడం జరుగుతుందనీ ఎవరైనా మహిళల పట్ల అసభ్యంగా వ్యవహరించిన, వెంటపడి వేదించినా, నేరాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక అసహజ కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 112కు కాల్ చేసి సమాచారం అందించాలని అటువంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై మల్లికార్జున్ రెడ్డి ప్రజలకు వివరించారు.

కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేను పర్యవేక్షించిన కేంద్ర, రాష్ట్ర బృందాలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: జిల్లా వైద్య ఆరోగ్యశాఖా ధికారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఈ నెల 17 నుండి 30 వరకు జరుగుతున్న కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర బృందాలు పర్యవేక్షించాయి. జిల్లాలోని శ్రీశైలం, ట్రైర్లాటి, బండిఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి రికార్డ్స్, రిజిస్టర్స్ లను తనిఖీ చేశారు. క్షేత్ర స్థాయిలో సర్వే జరిగిన విధానాన్ని, అనుమానిత కుష్టు వ్యాధిగ్రస్తు లను, రికార్డులను పరిశీలించి, క్షేత్ర సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ ఛాంబర్ నందు జరిగిన సమీక్షా సమావేశంలో అనుమానిత కేసులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యాధికారిచే వ్యాధి నిర్ధారించి, మందులను ఉచితంగా పంపిణీ చేయాలని, పాత డిఫార్మిటి కేసులకు అవసరమైన సేవలు, ఎంసిఆర్ చెప్పులు, పెన్షన్లు సకాలంలో అందేటట్లు చూడాలని, క్షేత్ర స్థాయిలో సర్వే బాగుందని, మిగతా సర్వే కూడా పగడ్బందిగా జరి గేట్లు మానిటరింగ్ చేసి, అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతీ అనుమానిత కుష్టు వ్యాధి కేసులను గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు డాక్టర్ శాంతారాం, డా. రీతి తివారి, డాక్టర్ దేవ సాగర్, సత్యవతి, ప్రోగ్రాం ఆఫీసర్ డా. కాంతారావు నాయక్, తేజస్విని, వెంకటరమణ, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ఘనవిజయం

విశాలాంధ్ర - ఆలూరు : మండలం మొల్లగవల్లి గ్రామంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు వైభవంగా జరిగి, విజయవంతంగా ముగిశాయి. ఆటగాళ్ల పోటీతత్వం, ప్రేక్షకుల విశేష స్పందనతో గ్రామం క్రీడా క్షేత్రంలా మారిపోయింది. పోటీల ముగింపు కార్యక్రమంలో మాట్లాడిన ఎంపీటీసీ సునంద పటేల్ యాదవ్ ఈ క్రీడా మహోత్స వాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వైకుంఠ జ్యోతి దంపతులు, పోలీసు శాఖ అధికారులు, గ్రామ పెద్దలు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ స్థాయిలో రాష్ట్రస్థాయి పోటీలను విజయవంతంగా నిర్వహిం చడం స్థానిక క్రీడాస్ఫూర్తికి నిదర్శనమని ఆయన అన్నారు.

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : డిసెంబర్ 1న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఆళ్లగడ్డ ఏరియా వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ సుజాత పిలుపునిచ్చారు. గురువారం ఆమె కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాలీ కార్యక్రమానికి హాజరుకావాలని ఆమె కోరారు. హెచ్ఐవి ఎయిడ్స్ విషయంలో సమాచారం అవగాహన పొందడం ద్వారా జీవితం సురక్షితంగా ఉంటుందన్నారు. ప్రతి ప్రభుత్వ వైద్యశాలలో ఉచిత హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే ఎయిడ్స్ నిర్మూలన సాధ్యమన్నారు.

కోర్టు ప్రాంగణంలో సొంత కుర్చీలు వేయించిన మాజీ సర్పంచ్

విశాలాంధ్ర - బనగానపల్లె: బార్ అసోసియేషన్, న్యాయవాదులు కోర్టుప్రాంగణాల్లో కుర్చీలు ఇప్పించ వలసిందిగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని కోరిన వెంటనే ఆయన సొంత నిధులతో కోర్టు ప్రాంగణాన్ని శుభ్రపరచి నాణ్యత గల కుర్చీలు కోర్టు ప్రాంగణంలో వేయించారు. దీంతో బీసీ రాజారెడ్డి కార్యాలయంలో మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని బార్ అసోసియేషన్ సభ్యులు, లాయర్ల బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు. లాయర్ల బృందం లాయర్లకు ఇళ్ల స్థలాలు, కోర్టు నూతన భవనాన్ని అడగగా బిసి రాజారెడ్డి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్ పోటీలకు గురురాజ స్కూల్ క్రీడాకారుడు ఎంపిక

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: రాష్ట్రస్థాయి హ్యాండ్ పోటీలకు గురురాజ స్కూల్ క్రీడాకారుడు ఎంపిక య్యాడని, ప్రతిభ ఉన్న ప్రతి క్రీడాకారున్ని ప్రోత్సహిస్తామని గురురాజ విద్యా సంస్థ డైరెక్టర్ షేక్షావలిరెడ్డి పేర్కొన్నారు. గత నెల 31న కర్నూల్ అవుట్డోర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలలో అండర్ 14 విభాగంలో గురునితిన్ రాయల్ చక్కని ప్రతిభ కనబరిచి 69వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని గురు రాజ విద్యాసంస్థ డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలిపారు. ఈ క్రీడాకారుడు ఈనెల 28 నుంచి 30వ వరకు చిత్తూరు జిల్లా కలిగిరిలో నిర్వహించబోయే 69వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ హ్యాండ్ బాల్ పోటీలలో జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నాడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు శశికుమార్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నిర్మూలిద్దాం

విశాలాంధ్ర-గూడూరు: బాల్య వివాహాలు నిర్మూలించే బాధ్యత అందరిపై ఉందని ఎస్ఐ హనుమంత రెడ్డి అన్నారు. గురువారం గూడూరు పట్టణంలో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో బాలవివాహాల నిర్మూలనపై పలువురికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బాల్య వివాహం సాంఘిక దురాచారమని చెప్పారు. 18 ఏళ్ళు నిండని బాలికలకు ఎట్టి పరిస్థితుల్లో వివాహం చేయరాదని తెలిపారు. మంచి భవిష్యత్తు కోసం బాల బాలికలు బాగా చదవాలని ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఏరియా కోఆర్డినేటర్ మౌనిక, మునిస్వామి, రామాంజనేయులు మౌనిక, సిఆర్పి భాష బాలభాగం తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- కొత్తపల్లి: రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రైతుల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య తెలిపారు. గురువారం మండలంలోని కొక్కరంచ గ్రామంలో రైతు వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్నా - మీకోసం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో రైతుల

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ఇంటింటికి తిరిగి రైతన్నా-మీకోసం కరపత్రాల పేపర్‌లు పంపిణీ చేస్తూ రైతులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరిస్తూ ప్రభుత్వ పథకాలు ఎలా అందుతున్నాయని పలువురిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రైతుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుంది అన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతన్నలకు ఇచ్చిన అన్నదాత సుఖీభవ నిధులు ఇచ్చిన మాట ప్రకారం రైతుల ఖాతాలో నేరుగా వేయడం జరిగింది అన్నారు. మొదటి దపలో అన్నదాత సుఖీభవ నిధులు రైతులకు వేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక రైతులకు సకాలంలో ప్రభుత్వ సబ్సిడీతో ఎరువులు విత్తనాలు అందించడం జరిగింది అన్నారు. రైతులందరూ మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలపై ఆందోళన చెందవద్దని తెలిపారు. అతి త్వరలోనే కొనుగోలు కేంద్రాలపై రైతులకు శుభవార్త చెప్పడం జరుగుతుంది అన్నారు. ఆర్డిఓ నాగజ్యోతి తహసిల్దార్ ఉమారాణి, ఎంపీడీవో మేరీ మండల వ్యవసాయ అధికారి అమీ రున్నిసా బేగం, టిడిపి మండల కన్వీనర్ లింగ స్వామి గౌడ్, నాగంపల్లి సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ మాజీ కన్వీనర్లు నారపు రెడ్డి, జడ్డు వెంకటరెడ్డి కోక్లస్టర్ అమర్నాథ్ యాదవ్, టిడిపి నాయకులు జాహు రుల్లా, బుచ్చిరెడ్డి, రఫీ, సహదేవుడు, మల్లారెడ్డి, మన్సూర్, శివారెడ్డి, సుధాకర్, జానకి రాముడు, దర్గయ్య పాల్గొన్నారు.

వైభవంగా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గృహప్రవేశం

విశాలాంధ్ర -ఆలూరు: గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కొత్త నివాస గృహ ప్రవేశ మహోత్సవం గురువారం అట్టహాసంగా జరిపారు. ఉదయం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ వేడుకకు రెండు నియోజకవర్గాలైన గుంతకల్, ఆలూరు ప్రాంతాల ప్రజలు, అభిమానం యువకులు, పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పాల్గొన్నారు. ప్రజల సందడి, జన సంచారం కారణంగా ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ, తనపై చూపిన ప్రేమాభిమానాలకు ఆలూరు, గుంతకల్ ప్రజలకు, తమతో పాటు ఎల్లప్పుడూ అండగా నిలిచే తన సోదరులు శ్రీనివాసులు, నారాయణ స్వామి ఇతర నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, అభివృద్ధి పథంలో తన నియోజకవర్గాలను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు కట్టుబడి ఉన్నానన్నారు. కార్యక్రమానికి ప్రజాలు, ప్రతినిధులు, స్థానిక కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై సందడిని పెంచారు. గృహప్రవేశ వేడుకలో భక్తి కార్యక్రమాలు, ఆశీర్వచనాలతో పాటు ప్రజలతో ఎమ్మెల్యే జయరాం స్నేహపూర్వకంగా మమేకమవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మొత్తం కార్యక్రమం పండుగ వాతావరణంలో, ప్రేక్షకులను ఆకట్టుకునేలా విజయవంతంగా ముగిసింది.

వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి : డీఈవో

విశాలాంధ్ర - చాగలమర్రి: గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈఏడాది పదో తరగతి వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మద్దూరు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలు, అపార్ ఐడీకార్డుల జనరేషన్ స్థితి, కిచెన్ గార్డెన్ లాంటి అంశాలను ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దారని ప్రసంశించారు. స్థానిక పాఠశాలలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రూ. 1.85 లక్షలతో సొంత నిధులతో పాఠశాల తరగతి గదుల్లో గ్రానైట్ వేయించినందుకు, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడి తన సొంతనిదులతో పాఠశాలకు వేయించిన పెయింటింగ్ తదితర వాటిని ప్రసంశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 210 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయన్నారు. నూతన డిఎస్సీ ద్వారా జిల్లాలో 645 ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ అయ్యాయన్నారు. జిల్లాలో ఆపార్ ఐడి జనరేషన్ 91 శాతం పూర్తి అయ్యిందన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలసి తిన్నారు. కార్యక్రమంలో ఎంఈవో న్యామతుల్లా, ప్రధానోపాధ్యాయులు మహబూబ్బాష, రవీంద్రారెడ్డి, మాబుషరీఫ్, రవిశంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సార్.. ధన్యవాదాలు

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: ఉప్పర వెల్ఫర్ అండ్ డెవలప్మెంట్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌కు మా ప్రియతమ నేత పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబుకు కర్నూలు లీగల్ అడ్వైజర్ ఎల్వీ ప్రసాద్ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. గురువారం విజయవాడలో బిసి భవనంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లాశ్రీనివాసులు, కొంతమంది నాయకుల ఆధ్వర్యంలో డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎల్వి ప్రసాద్ మాట్లాడుతూ టిడిపి పార్టీలో లీగల్ అడ్వైజర్‌గా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని, అలుపు లేకుండా ఆటుపోట్లు ఎదుర్కొని ప్రతిపక్షంలో పాలకపక్షంలో పనిచేస్తూ వచ్చానన్నారు. గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న సందర్భంలో టిడిపి గుర్తించి డైరెక్టర్‌గా నియమించి గౌరవించిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన బాధ్యతను మరువకుండగా పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. **అభినందనలు అన్న :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎన్నికైన ఎల్వీ ప్రసాద్‌కు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగేంద్ర, కర్నూలు తెలుగు యూత్ అధ్యక్షులు నాగరాజు, జిల్లా మైనార్టీ నాయకులు బషీర్, క్రిష్ణగిరి మండలం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పందర్లపల్లె మోహన్, బూతు ఇంచార్జి అహ్మద్, గూడూరు ఎస్ఎస్‌వీ డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ రమణ, విశ్వం, ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ నరసింహులు, అడ్వకేట్ అన్వేష్, నాగార్జున, జయన్న తదితరులు పాల్గొన్నారు.

నూతన ఫ్యామిలీ డాబా ప్రారంభం

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలోని తంగడంచ గ్రామంలోని కర్నూలు, గుంటూరు జాతీయ రహదారి ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యామిలీ దాబాను నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి మాజీ ఇంచార్జీ తమ్మడపల్లె విక్టర్ రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నందికొట్కూరు నియోజకవర్గ మాజీ టిడిపి ఇంచార్జీ తమ్మడపల్లె విక్టర్ మాట్లాడుతూ యువకులు నిరుద్యోగులు భవిష్యత్తులో మరింత ముందుకు పోవడానికి ఇలాంటి ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని అప్పుడే భవిష్యత్తులో ముందుకెళ్తారని ఆయన అన్నారు. పరిశ్రమలు స్థాపించుకుంటూ స్వతహాగా తమ కాళ్లపై తము నిలబడాలని అలాగే ఇంకొకరికి పని కల్పిస్తూ సమాజంలో స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆయన కోరారు. నేటి యువతరం ప్రభుత్వ ఉద్యోగం కోసంవేచి చూడకుండా సొంతంగా వ్యాపారాలు మొదలుపెట్టి పదిమందికి ఉపాధి కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. ఉన్నత చదువులు చదివిన మల్లికార్జున సొంత కాలపై నిలబడి మంచి ఫ్యామిలీ దాబా భోజనాశాలను ఏర్పాటు చేసి పదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించడం ఆనందదాయమని ఆయన అన్నారు. అనంతరం ఫ్యామిలీ దాబాల్లో పని చేస్తున్న వర్కర్లకు తమ్మడపల్లె విక్టర్ టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు రామయ్య, శ్రీనివాసులు, వాల్మీకి ప్రెసిడెంట్ గుర్రం బండి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : క్రీడలు శారీరక ఆరోగ్యానికే కాదు మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తాయని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి అన్నారు. మండలంలోని అహోబిలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం 69వ ఎస్ జి ఎఫ్ అండర్.. 17 బాలబాలికల అంతర్ జిల్లా క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా విద్యా శాఖ అధికారి జనార్దన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యానికే కాదు మానసికంగా ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మూడు శాతం క్రీడాకోటాను విద్యార్థులు తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. క్రీడల్లో పాల్గొనడం అనేది ప్రతి విజయానికి బాటలు వేసే తొలి అడుగు అన్నారు. ఈ పోటీలకు మొత్తం 500 మంది క్రీడాకారులు, వంద మంది కోచ్‌లు, మేనేజర్లు పిఈటిలు పాల్గొనడంతో అహోబిలంలో క్రీడా వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మేధా స్కూల్ కరెస్పాండెంట్ చెన్నంశెట్టి నరసింహులు, అపుస్మ ఆళ్లగడ్డ డివిజన్ అధ్యక్షులు అమీర్ భాష, ఎస్టిఎఫ్ కార్యదర్శులు విశ్వనాథ్, ఆశాజ్యోతి, టోర్నమెంట్ ఆర్గనైజర్ నాగేంద్ర, ఏపీ ఎస్ఏ పిఈ గౌరవాధ్యక్షులు ఏపీ రెడ్డి, ఎస్ఏ పిఈ అసోసియేషన్ నాయకులు దండే నాగరాజు, బేస్బాల్ సౌత్ జోన్ చైర్మన్ పాల్ నాగరాజు, రాష్ట్ర బేస్ బాల్ అసోసియేషన్ సీఈఓ మాధవరావు, ఉపాధ్యాయులు మరియు సహకార సభ్యులు కవిత, దేవేంద్ర, శ్రీధర్, సుమలత, భారతి, లక్ష్మీ ప్రసన్న, చంద్ర, రవి, ధర్మరాజు, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, దాదాపీర్, శ్రీనివాస రెడ్డి, శ్రీనాథ్, నరేంద్ర, విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.